

**సీఎం హోదాలో అలా మాట్లాడొచ్చా** 2

RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక

08-04-2026

బుధవారం, హైదరాబాద్

సంపుటి: 04 । సంచిక: 06

పేజీలు: 04 । వెల: 5/-

ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:

https://epaper.deekshaprabhadaily.com



## 120 నెలల పాలనలో పినరయి విజయన్ విఫలం

### కేరళం ప్రజలను మోసం చేస్తున్నారు

ఈ రాష్ట్రంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారు

- వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారు
- మోడీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది..
- కేసుల నుంచి మోడీ ఆయనను రక్షిస్తున్నారు
- తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో, కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు
- మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుంది
- కేరళ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి

కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. "పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారు" అని రేవంత్ అన్నారు.

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:**

కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి తాము అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు. ఎన్నికలు కేరళం, తెలంగాణ మధ్య కాదన్న రేవంత్ యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ మధ్య జరుగుతున్నాయని తెలిపారు. పినరయి విజయన్ పని అయిపోయిందన్న రేవంత్‌రెడ్డి, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల తనపై పినరయి చేసిన విమర్శలను రేవంత్‌రెడ్డి తోసిపుచ్చారు.

**మోడీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది..**

తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో కేరళంలో విజయన్‌ను కూడా అలా మారుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. విజయన్‌గాడ్ ఫాదర్ మోదీ దిల్లీలో ఉన్నారన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి రక్షిస్తున్నారని రేవంత్ వివరించారు. మోదీ, విజయన్ మధ్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం..

మిగతా 2లో...

## ఈ రాత్రికే ఇరాన్ పని ఖతం..

### దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరు

- ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుంది
- ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుంది
- ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదు
- ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు



**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం..

మిగతా 2లో...

## ఐఐఎస్ అధికారులు జాతీయ ఐక్యత పరిరక్షకులు

- బాధ్యతాయుతమైన సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వీరిది కీలకపాత్ర
- సమర్థవంతమైన కమ్యూనికేషన్ జాతీయ స్థిరత్వానికి, ప్రజల విశ్వాసానికి మూలస్థంభం
- ఐఐఎస్ ట్రైనీ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక సూచనలు



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** దేశ భద్రత, సంక్షోభ సమయాల్లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ గందరగోళం సృష్టించే శక్తులను కుట్రలను తిప్పి కొట్టేందుకు బాధ్యతాయుతమైన సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) అధికారుల పాత్ర చాలా కీలకమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు...

మిగతా 2లో...

## తెలంగాణ ఆడిట్ శాఖ దేశంలోనే నెంబర్ వన్

- పనితీరు అధ్యయనానికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తాం
- అర్థం చేసుకోవడానికి అధికారులు పూర్తిగా సహకరిస్తారు
- రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అత్యంత బలంగా ఉన్నాయి
- గుజరాత్ ఆడిట్ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:**

ఆన్‌లైన్ ఆడిటింగ్‌లో అత్యుత్తమ ప్రమాణాలతో తెలంగాణ ఆడిట్ శాఖ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని.. వరుసగా మూడుసార్లు నెంబర్ వన్ ర్యాంకు సాధించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. మంగళవారం సెక్రెటేరియట్‌లో రాష్ట్రంలో ఆన్‌లైన్ ఆడిటింగ్ వ్యవస్థను పరిశీలించేందుకు వచ్చిన గుజరాత్ ఆడిట్ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో..

మిగతా 2లో...

## ప్రజల పక్షాన పోరాటం ఆగదు

- రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్లడం తప్పా
- అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం సరికాదు
- ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే
- ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో 1,200 ఎకరాల భూమిని లాక్కోవడం సరికాదు
- ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలి పేదల భూములపై రేవంత్ కన్ను పడింది
- ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2



2

## జైస్వాల్ ధనాధన్

ముంబయిపై రాజస్థాన్ విజయం

- వర్షం కారణంగా మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదింపు
- 27 పరుగుల తేడాతో విజయం సాధించిన రాజస్థాన్

## శబరిమలలో మహిళలపై ఆంక్షలను సమర్థించిన కేంద్రం

- మతవిశ్వాసం న్యాయ సమీక్షకు అతీతమని సుప్రీంకోర్టుకు వెల్లడి
- కేంద్రం వైఖరిని సుప్రీంకోర్టుకు తెలిపిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- రాజ్యాంగం మత స్వేచ్ఛను పరిరక్షిస్తుంది
- 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్షించాలి
- ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఆంక్షలు వయసు ఆధారంగా మాత్రమే ఉన్నాయి
- అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని పూర్తిగా బహిష్కరించలేదు
- మహిళా దేవతలకు నమస్కరించే ఏకైక సంస్కృతి మనదేనన్న తుషార్ మెహతా

2



## మజ్లిస్‌కు అనుకూలంగా జీహెచ్ఎంసీ ఏర్పాటు



- అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే మూడు భాగాలుగా విభజన
- మజ్లిస్‌ను అడ్డుకొనే సత్తా బీజేపీ మాత్రమే ఉంది
- భవిష్యత్తులో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**రాజేంద్రనగర్, దీక్షప్రభ:** మేయర్ పదవిని అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే జీహెచ్ఎంసీని మూడు ముక్కలుగా విభజించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. సోమవారం రాత్రి హైదరాబాద్ అత్తాపూర్ సర్కిల్ ఉప్పర్‌పల్లికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మజ్లిస్‌కు అనుకూలంగా జీహెచ్ఎంసీని ఏర్పాటు చేశారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మజ్లిస్‌ను అడ్డుకొనే సత్తా బీజేపీ మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఒకప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితమైన కమలం పార్టీ ప్రస్తుతం 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. భవిష్యత్తులో..

మిగతా 2లో...




# బిజినవేముల యూనిట్ లో 100 పిఎండిఎస్ కిడ్స్ తయారీ

- రైతు సంఘం అధ్యక్షురాలు ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ
- పకృతి వ్యవసాయంపై అవగాహన

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా నందికొట్కూరు మండలంలో బిజినావేముల యూనిట్ లో 100 పిఎండిఎస్ కిట్స్ తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో రైతు సంఘం అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు పిఎండిఎస్ విధానం ద్వారా కలిగే ప్రయోజనాలపై అధికారులు అవగాహన కల్పించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున వర్షాధార, రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలకరి వర్షాలకు ముందుగానే ఏప్రిల్, మే నెలల్లో విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసి పొలాల్లో విత్తడం ద్వారా తొలి వర్షాలతోనే వేగంగా మొలకలు వస్తాయని తెలిపారు.ఈ విధానం వల్ల నేలలో తేమ నిల్వ ఉండి,పంట ప్రారంభ దశలో వర్షాలపై ఆధారపడటం తగ్గుతుందని వివరించారు.అలాగే వర్షాలు ఆలస్యమైనా పంట కొనసాగించే అవకాశం ఉండడంతో రైతులకు నష్టాలు తగ్గి స్థిరమైన దిగుబడులు లభిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విహెచ్ ఏఫ్ఎంటీలుల్ 3,లు సీడీఫ్,సీడీఐ మెంటర్ లు,తదితరులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట రైతులకు ఎంతో లాభదాయకం

- పోతంగల్ ఏవో నిశిత
- పోతంగల్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట పై అవగాహన కార్యక్రమం

**కోటగిరి,దీక్షప్రభ:**ఆయిల్ పామ్ పంట సాగు చెయ్యడం రైతులకు లాభదాయకం అని మండల వ్యవసాయ అధికారి నిశిత , ఉద్యానశాఖ అధికారి వహీద్ పేర్కొన్నారు. పోతంగల్ రైతు వేదికలో ఆయిల్ పంప్ పంట పై మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో నిశిత మాట్లాడుతూ... ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఒక మొక్క కేవలం రూ.20 కే అందిస్తుందని అన్నారు. రైతులకు డ్రిప్ కు 90% సబ్సిడీ అందిస్తుందని చెప్పారు. అదే విధంగా 3 సంవత్సరాల వరకు అంతర పంట సాగుకై రైతు భరోసా తో పాటు అదనంగా ఎకరానికి రూ.4200 చొప్పున పెట్టుబడి సహాయం అందిస్తున్నారు. అంతర పంటలుగా కూరగాయలు, శెనగ,జొన్న, వరి,ఆకు కూరలు, కందులు మొదలైనవి సాగు చేయొచ్చని తెలిపారు.ఈ పంట 30 సంవత్సరాల వరకు ఉంటుంది ,దిగుబడి ప్రారంభం అయ్యేవరకు అంతర పంటలు ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. ఆయిల్ పామ్ పంటతో రైతులు తక్కువ పెట్టుబడి తక్కువ శ్రమతో అధిక లాభాలు పొందవచ్చు అని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు వివరించారు. ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ఆసక్తి గల రైతులు ఏఈవోను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి సంధ్య హనుమాన్లు,ఆయిల్ పామ్ క్లస్టర్ ఆఫీసర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.






# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

- 100 పిఎండిఎస్ కిడ్స్ రైతులకు పంపిణీ
- పకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా నందికొట్కూరు మండలంలో బొల్లవరం యూనిట్ లో 100 పి ఎం డి స్ కిట్స్ తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రైతులకు పి ఎం డి స్ విధానం ద్వారా కలిగే ప్రయోజనాలపై అధికారులు అవగాహన కల్పించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున వర్షాధార రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.తొలకరి వర్షాలకు ముందుగానే ఏప్రిల్, మే నెలల్లో విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసి పొలాల్లో విత్తడం ద్వారా తొలి వర్షాలతోనే వేగంగా మొలకలు వస్తాయని తెలిపారు.ఈ విధానం వల్ల నేలలో తేమ నిల్వ ఉండి, పంట ప్రారంభ దశలో వర్షాలపై ఆధారపడటం తగ్గుతుందని వివరించారు.అలాగే వర్షాలు ఆలస్యమైనా పంట కొనసాగించే అవకాశం ఉండడంతో రైతులకు నష్టాలు తగ్గి స్థిరమైన దిగుబడులు లభిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో, ఎఫ్ ఎం టీ కలిముల్లా షాఖాద్రి, వ్యవసాయ శాఖ ఏఈవో జయలక్ష్మి, షాహిన్,డిజిటల్ ఎల్ టు లలితమ్మ, బి ఆర్ సి కార్యకర్త జంబులయ్య, బొల్లవరం యూనిట్ ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్ పి సిబ్బంది లక్ష్మీ దేవి, చంద్రిక, బ్యూలా, మధులత, ఆదిలక్ష్మి, కుసుమలత, సువర్ణ బాయ్ మనీషా మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సయ్యద్ అజీమ్ మృతి పార్టీకి తీరని లోటు

- సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా
- పార్టీ బలోపేతం కోసం ప్రజల హక్కుల కోసం నిరంతర కృషి చేసిన నాయకుడు
- పార్టీ ప్రెసిడెంట్ ఖలీల్ భాషా



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** సోషియల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్డిపిఐ) కు చెందిన నందికొట్కూరు అసెంబ్లీ సభ్యుడు సయ్యద్ అజీమ్ ఇటీవల మరణించిన విషయం ఎంతో బాధాకరమైన విషయమని పార్టీ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. నందికొట్కూరు అసెంబ్లీ పార్టీ ప్రెసిడెంట్ ఖలీల్ భాష మాట్లాడుతూ..సయ్యద్ అజీమ్ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండి, ముఖ్యంగా పేదలు మరియు అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు. ఆయన నిజాయితీ,సేవా భావం మరియు సామాజిక న్యాయం పట్ల ఉన్న నిబద్ధత ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని అన్నారు.

పార్టీ బలోపేతం కోసం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి,ఆయన మరణం పార్టీకి అతనికి అనుబంధంలో ఉన్న ప్రతి వ్యక్తికి తీరని లోటు అని అన్నారు.ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు,బంధువులకు, అభిమానులకు మా హృదయపూర్వక సానుభూతి తెలియజేశారు. అల్లాహ్ ఆయనకు జన్నత్‌లో ఉన్నత స్థానం కల్పించాలని, కుటుంబ సభ్యులకు సహనం ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తున్నాము అని అన్నారు సయ్యద్ అజీమ్ పార్టీ కోసం, ప్రజల కోసం, సేవా కార్యక్రమాలు చిరస్మరణీయంగా ఉంటాయని సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా సభ్యులు పార్టీ సభ్యులు అసెంబ్లీ ప్రెసిడెంట్ ఖలీల్ భాషా,ఆరిఫ్ అన్వర్ ఉస్మాన్ మాలి డిస్టిక్ నెంబర్ అబ్దుల్ రహిమాన్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ప్రభుత్వ సంక్షేమ ఫలాలపై సామాన్యులకు చేరవేయడంలో ఆకాశవాణి పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయం

- ఆదర్శ రైతు గుజ్జుల గౌరీశ్వర నాయుడు

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** రైతు సంక్షేమమే లక్ష్యంగ ఆకాశవాణి 'పి.ఎం.కిసాన్' కార్యక్రమంలో ఆదర్శ రైతు గుజ్జుల గౌరీశ్వర నాయుడు అవకాశం కల్పించారు.నేడు సాయంత్రం 7:45 గంటలకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రసారం అవుతుందని వారుతెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పి ఎం కిసాన్) పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కర్నూలు ఆకాశవాణి కేంద్రం ప్రత్యేక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరుకు చెందిన ఆదర్శ రైతు గుజ్జుల గౌరీశ్వర నాయుడు పాల్గొని ప్రసంగించారు. కర్నూలు ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ గుర్రం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్చలో గౌరీశ్వర నాయుడు పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆర్థిక భరోసాతో పి.ఎం. కిసాన్ పథకం ద్వారా అందుతున్న పెట్టుబడి సాయం రైతులకు ఏ విధంగా అండగా నిలుస్తుందో వివరించారు. అర్హులైన ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలతో పాటు రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సామాన్యులకు చేరవేయడంలో ఆకాశవాణి పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. ఈ ప్రత్యేక కార్యక్రమం నేడు బుధవారం సాయంత్రం 7:45 గంటలకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారం కానుంది. రైతు సోదరులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.





Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com